క్లుప్తంగా

మండల అధ్యక్షుడిగా శివ



కాటారం: బీజేపీ యువ మోర్చా మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన బొడ్డు శివను నియమిస్తూ యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు గొర్రె శశిధర్ శుక్రవారం నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి కృషి చేసిన బీజేపీ జాతీయ కార్యదర్శి వివేక్‌వెంకటస్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు యుగదీశ్వర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాగె రంజిత్, బీజేపీ మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్‌రెడ్డికి శివ కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిక



చిట్యాల: మండలంలోని అందుకుతండా, గాంధీనగర్, చిట్యాల గ్రామాలకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ, బీఎస్పీ, డీబీఎస్ నాయకులు, కార్యకర్తలు పీసీసీ సభ్యుడు గండ్ర సత్యనారాయణరావు ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, నాయకులు ముకిరాల మధువంశీ కృష్ణ, కుమార్, దొడ్డి కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత



చిట్యాల: మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన మేరుగు సంపత్‌కుమార్ తన సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి పట్టుకుని బాధితుడికి శుక్రవారం అందజేసినట్లు ఎస్సై జంగిలి రమేష్ తెలిపారు. పోలీస్ సిబ్బంది కోమల, సురేందర్ పాల్గొన్నారు.

వడ్డెర ఓబన్నకు నివాళి



మల్హర్: వడ్డెర ఓబన్న వర్ధంతిని పురస్కరించుకొని జాతీయ బీసీ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా ఇన్‌చార్జ్ విజయగిరి సమ్మయ్య మాట్లాడుతూ.. వడ్డెర ఓబన్న బ్రిటీష్‌వారిని గడగడలాడించి తెల్లదొరలను తరిమికొట్టి వనుకుపుట్టించిన వీరుడని స్వతంత్ర సమరయోధుడని కొనియాడారు. అలాంటి ఉద్యమకారుడి ఆశయాలు కొనసాగించాలని అన్నారు. ఓబన్న విగ్రహాన్ని మండలంలో ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా కార్యదర్శి చల్ల కుమారస్వామి, మండల అధ్యక్షుడు మహేందర్,నాయకులుమురళి, ప్రశాంత్, రంజిత్, బాపు, రవి తదితరులు ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

చిట్యాల: మండలంలోని కాల్వపల్లి మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా శుక్రవారం పట్టుకున్నట్లు ఎస్సై జంగిలి రమేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రేగొండ మండలం మడతపల్లికి చెందిన సూర శాంతికుమార్ అనే వ్యక్తి అక్రమంగా ఇసుకను ట్రాక్టర్‌లో తరలిస్తుండగా గోపాలపూర్ వద్ద పోలీసులకు పట్టుపడ్డాడు. దీంతో అతడిని విచారించగా అతని వద్ద ఏలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ఇసుక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. పోలీస్ సిబ్బంది యాకయ్య, నవీన్, అస్లాం జానీ, తదితరులు ఉన్నారు.

ఆర్థిక సాయం

ఏటూరునాగారం: మండల కేంద్రానికి చెందిన రాందాసు కుమారుడు డెంగీతో బాధపడుతూ హైదరాబాద్ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తూ చికిత్స పొందుతున్నాడు. అయితే నాగరాజు నిరుపేద కుటుంబానికి చెందిన వాడు కావడంతో స్థానిక చైతన్య యువజన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో దాతల సాయంతో రూ.34వేలు నగదును సేకరించి బాధిత కుటుంబానికి శుక్రవారం హైదరాబాద్‌లో అందజేశారు. ఈ కార్యక్రమంలో నవీన్, గుంత రమేష్, కత్తెర శ్రీనివాస్, పిట్టల శ్రీనివాస్, పిట్టల శివ, దీనబాందు స్వామి, అజహర్ తదితరులు పాల్గొన్నారు.

ముప్పనపల్లి సహాయ నిధి ఆధ్వర్యంలో..

కన్నాయిగూడెం: మండలంలోని ముప్పనపల్లి సహాయ నిధి ఆధ్వర్యంలో రాందాసు నాగరాజు కుమారుడి చికిత్స కోసం రూ.20వేలు దాతల సహకారంతో సేకరించి శుక్రవారం వారికి హైదరాబాద్‌లో అప్పగించారు. ఈ కార్యక్రమంలో సహాయ నిధి అధ్యక్షుడు అబ్బు సతీష్, బుద్దె నరేందర్, తొంగలి నవీన్, అచ్చ హరీష్ పాల్గొన్నారు.

లక్ష్యసాధనకు అడుగులు పడాలి



భూపాలపల్లి అర్బన్: ఐడీ కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే గండ్ర, కలెక్టర్



గోరికొత్తపల్లిలో భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

భూపాలపల్లి అర్బన్: విద్యార్థి దశ నుంచే ఒక లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్య సాధనకు ప్రతి విద్యార్థి కష్టపడాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల లక్ష్యాలను గుర్తించి ప్రత్యేక ఐడీ కార్డులను కలెక్టర్, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిలు ప్రత్యేక చొరవ తీసుకొని తయారు చేశారు. ఈ కార్డుపై విద్యార్థి పేరు, ఎంచుకున్న లక్ష్యాన్ని ముద్రించారు. జిల్లా కేంద్రంలోని జంగేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులకు లక్ష్యాలను గుర్తు చేస్తూ వారిని సరైన మార్గంలో నడపడంలో ఈ వినూత్న కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రయోగాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల లక్ష్యాలను తెలుసుకొని, దానికి అనుగుణంగా గుర్తింపు కార్డులు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరాణి సిద్దు, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మినర్సింగరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రమేష్, డీఈఓ రాంకుమార్ పాల్గొన్నారు.

సకల వసతులతో ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధి

జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రిని సకల వసతులతో అభివృద్ధి చేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, కలెక్టర్ భవేష్‌మిశ్రాలు అన్నారు. శుక్రవారం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో బ్లడ్ ప్లేట్‌లెట్స్ వేరు చేసే యంత్రం, పేషెంట్ సహాయకులు వేచి ఉండు గదిని ప్రారంభించారు.ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

దివ్యాంగుల సంక్షేమమే లక్ష్యం

రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్‌హౌజ్‌లో శుక్రవారం దివ్యాంగులకు ద్విచక్ర చక్ర వాహనాల పంపిణీ, అంగన్‌వాడీ కేంద్రాలకు వంట సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు కలెక్టర్ భవేష్‌మిశ్రా, దివ్యాంగుల రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి హాజరైయ్యారు. జెడ్పీ సీఈఓ విజ యలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

నూతన మండలాలతో పాలన సులభం

టేకుమట్ల(గోరికొత్తపల్లి): నూతన మండలాలతో పాలన సులభతరమైందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం గోరికొత్తపల్లి నూతన మండలంలో తహసీల్దార్, మండల పరిషత్ భవన నిర్మాణానికి రూ.1కోటి, 40లక్షల నిధులతో కలెక్టర్ భవేష్‌మిశ్రాతో కలిసి శంకుస్థాపన చేశారు. అలాగే జగ్గయ్యపేట ఉన్నత పాఠశాలలో మన ఊరు–మనబడి కార్యక్రమంలో అదనపు గదులు, డిజిటల్ తరగతులను ప్రారంభించారు. అలాగే గ్రామంలో రూ.50లక్షలతో సైడు కాలువల నిర్మానానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గోరికొత్తపల్లిని మరో మండలంగా ఏర్పాటు చేయడంతో మండల ప్రజలకు పాలన సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ.. మండలంలోని భూసమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. అనంతరం మహిళలకు బతుకమ్మ చీరలు, యువకులకు కేసీఆర్ కిట్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీరవి, జెడ్పీటీసీ విజయ, రేగొండ, గోరికొత్తపల్లి తహసీల్దార్లు సత్యనారాయణస్వామి, రవికుమార్, ఎంపీడీఓ సురేందర్, సర్పంచ్ రజిత, ఎంపీటీసీ హమీద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజేందర్, సంతోష్ పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి



చిట్యాల: ర్యాలీ చేస్తున్న ఆశవర్కర్లు

చిట్యాల: తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మండల కేంద్రంలో ఆశవర్కర్లు శుక్రవారం ర్యాలీ చేపట్టారు. అనంతరం ఆశవర్కర్ల మండల అధ్యక్షురాలు కుంచాల రాధిక మాట్లాడుతూ.. 12 రోజులగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశ వర్కర్లకు రూ.18వేలు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరికి హెల్త్‌కార్డులు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశవర్కర్లు తాటిపెల్లి సాయివేద, సుమంత, లక్ష్మీ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

కాటారం: తమ డిమాండ్లను నెరావేర్చాలని ఆశ కార్యకర్తలు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. ఇందులో భాగంగా మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో జాతీయ రహదారిపై శుక్రవారం ఆశకార్యకర్తలు రాస్తారోకో చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆశకార్యకర్తలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. 12 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయం అన్నారు. ఈ ఆందోళనలో మండలంలోని ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

భూసార పరీక్షలతో రైతులకు మేలు



పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

పలిమెల: భూసార పరీక్షలు చేసుకోవడం ద్వారా పంటల దిగుబడి పెరిగి రైతులకు లాభం చేకూరుతుందని మండల వ్యవసాయాధికారి ముంజ మహేష్ అన్నారు. మండలంలోని లెంకలగడ్డ గ్రామంలో ఆస్పిరేషన్ బ్లాక్ ప్రోగ్రాం సంకల్ప సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కృషి మహోత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మహేష్ మాట్లాడుతూ.. వేస్ట్ డికంపోజ్ ఉపయోగాలు, నానో యూరియా, నానో డీఏపీ, భూసార పరీక్షల గురించి రైతులకు తెలిపారు. అలాగే పత్తి, మిరప పంటలను పరిశీలించి తెగుళ్ల సమస్యలు, వాటి సస్యరక్షణ చర్యలు గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పృథ్వీరాజ్, ఏపీఓ సునీత, టీఏ ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు



పానకాన్ని పారబోస్తున్న పోలీసులు

మహాముత్తారం: మండలంలోని పెగడపల్లి గ్రామంలో శుక్రవారం మహాముత్తారం ఎస్సై సుధాకర్, కాటారం ఎక్సైజ్ సీఐ ప్రశాంతి సంయుక్తంగా గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 2వేల 5వందల లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి 50లీటర్ల గుడుంబాను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో క్సైజ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

20 లీటర్ల గుడుంబా పట్టివేత

చిట్యాల: మండలంలోని పాశిగడ్డ తండాకు చెందిన గుగులోతు సమ్మయ్య అనే వ్యక్తి 20 లీటర్ల గుడుంబాను తరలిస్తుండగా శుక్రవారం పట్టుకున్నట్లు ఎస్సై జంగిలి రమేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. పాశిగడ్డ తండా గ్రామంలో పోలీసులు ఏరియా పెట్రోలింగ్ చేస్తుండగా సమ్మయ్య అక్కడి నుండి పారిపోయే ప్రయత్నం చేస్తున్నాడని అతనిని పట్టుకోగా గుడుంబా సంచీ ఉందని తెలిపారు. ఈ మేరకు గుడుంబాను స్వాధీనం చేసుకుని అతడినిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది సిద్దార్థ, ప్రశాంత్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్వాధీనం

టేకుమట్ల: గుడుంబాను విక్రయిస్తున్న ఇద్దరు మహిళలను శుక్రవారం సాయంత్రం పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై గట్ల సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా వివరాలను వెల్లడించారు. మండలంలోని గర్మిళ్లపల్లిలో అక్రమంగా గుడుంబాను విక్రయిస్తున్నారనే సమాచారంతో తనిఖీలు చేపట్టగా బుదారపు రాజేశ్వరీ, బూత్కూరి సమ్మక్క ఇళ్లల్లో లభించిన 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని వారిని శుక్రవారం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు

కాటారం: మండలంలోని కొత్తపల్లిలోని ఓ ఇంట్లో నిల్వ చేసి విక్రయిస్తున్న గుడుంబాను శుక్రవారం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై2 సురేశ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం అక్రమంగా గుడుంబా విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. 14 లీటర్ల గుడుంబా స్వాధీనపర్చుకొని లక్ష్మి అనే మహిళపై కేసు నమోదు చేసినట్లు వెల్లడిచారు.

క్రీడా సామగ్రి పంపిణీ



మహాముత్తారం: సామగ్రి పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



మహదేవపూర్‌లో..

మహాముత్తారం: మండలంలోని గ్రామ పంచాయతీల్లోని తెలంగాణ గ్రామీణ క్రీడాప్రాంగణాలకు ప్రభుత్వం సామగ్రిని సరఫరా చేసింది. దీంతో ఆ క్రీడా సామగ్రిని శుక్రవారం ఆయా గ్రామాల్లోని సర్పంచ్‌లకు ఎంపీపీ సుభద్ర, జెడ్పీటీసీ శారద చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు, పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఏపీఓ కుమారస్వామి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ శ్రీపతి బాపు క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఉప సర్పంచ్ సాల్మన్ పాల్గొన్నారు.

అవయవదానంపై అవగాహన

భూపాలపల్లి అర్బన్: జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో సదాశయ ఫౌండేషన్, రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం అవయదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ.. అవయదానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావా లన్నారు. చనిపోయిన తర్వాత కుడా మరోకరికి ప్రాణం పోసిన వారిగా గుర్తుండి పోతారని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు జేసీ రాజు, రూప్‌సింగ్, డాక్టర్ శ్రీనివాస్, హరికృష్ణ, నర్సయ్య, మహేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులకే పథకాలు

ఏటూరునాగారం: రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రభుత్వ పథకాలు కేవలం బీఆర్ఎస్ నాయకులకే వస్తున్నాయని బీజేపీ మండల అధ్యక్షుడు గండెపల్లి సత్యం ఆరోపించారు. శుక్రవారం మండలం కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితబంధు పేద దళితులకు రాకుండా చేసి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇచ్చారన్నారు. గృహలక్ష్మి పథకం ఇళ్లు లేని నిరుపేదలకు ఇవ్వకుండా బీఆర్ఎస్ నాయకులకే ఇచ్చారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు దళితబంధు పథకం ఇప్పిస్తామని ఒక్కొక్కరి వద్ద నుంచి మూడు లక్షల రూపాయలు వసూలు చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వావిలాల జనార్దన్, మండల ప్రధాన కార్యదర్శి గాడిచెర్ల రాజశేఖర్, యువ మోర్చా మండల అధ్యక్షులు వినుకోలు చక్రవర్తి కిషన్, మోర్చా మండల అధ్యక్షుడు కందడి ఎలేందర్, సాయి పాల్గొన్నారు.

విద్యార్థులతో జాగ్రత్తగా వ్యవహరించాలి



వంట గదిని పరిశీలిస్తున్న ఎంపీడీఓ

కాటారం: విద్యార్థులతో జాగ్రత్తగా వ్యవహరించి వారికి ఎలాంటి లోటుపాట్లు కల్గకుండా చూసుకోవాలని ఎంపీడీఓ శంకర్‌నాయక్ సూచించారు. కాటారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలను కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఎంపీడీఓ తనిఖీ చేశారు. విద్యార్థుల, ఉపాధ్యాయినీల హాజరు పట్టికను పరిశీలించారు. స్టోర్ రూం, వంటగది, తరగతి గదులను కలియ తిరిగి సమస్యలపై ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం, విద్యాబోధన, వైద్య సేవలపై విద్యార్థులతో చర్చించారు. ఎంపీడీఓ వెంట ఉపాధ్యాయినులు నళిని, లక్ష్మి, టీ.ఏ శ్రీనివాస్ ఉన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



సన్మానిస్తున్న నాయకులు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం కల్లుగీతా పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు, సంఘం అధ్యక్షుడు కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్ గంట రాంనారాయణగౌడ్ అధ్యక్షతన శుక్రవారం కాళేశ్వరంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాల్లుగీతా పారిశ్రామిక సంఘంలో సభ్యుల సమక్షంలో సమస్యలపై చర్చించారు. అనంతరం ఇటీవల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన కాళేశ్వరం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామగుండం రాంమూర్తిశర్మను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో సంఘం సభ్యులు శ్రీనివాస్, రాజబాపు, సదువలి, పొన్నం లింగయ్య, జీవెంకటస్వామి, కేరాజబాపు, సదాశివ్, బైరిరాజబాపు, పెద్దపోలు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టులకు ఆశ్రయం ఇవ్వొద్దు



మాట్లాడుతున్న ఎస్సై తమాషారెడ్డి

పలిమెల: గ్రామాల్లో మావోయిస్టులకు ఆశ్రయం కల్పించొద్దని ఎస్సై తమాషారెడ్డి పేర్కొన్నారు. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్‌లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని గొత్తికోయగూడెంను ఎస్సై సందర్శించి మాట్లాడారు. మావోయిస్టులకు ఎలాంటి సహాయం చేయొద్దని హెచ్చరించారు. గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మహిళల రక్షణ, వారిపై జరిగే నేరాల గురించి, షీ టీమ్ ప్రాముఖ్యత గురించి వివరించారు. గూడెంలో చాలా మంది సీజనల్ వ్యాధులతో బాధపడుతున్నారని తెలుసుకొని వెంటనే మండల మెడికల్ ఆఫీసర్‌కు ఫోన్ చేసి సంబంధిత ఏఎన్ఎంను పిలిపించి గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేయించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్, టీఎస్ఎస్పీ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే ప్రజలకు సమన్యాయం



మాట్లాడుతున్న లక్ష్మీనర్సింహారావు

ఏటూరునాగారం: నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరగాలంటే బీఆర్ఎస్ పార్టీ గెలిస్తేనే సాధ్యం అవుతుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండలాల బూత్ లెవల్, వంద ఓట్లు ఇన్‌చార్జ్‌లు, గ్రామ కమిటీల అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండాను ఎగురవేయడమే లక్ష్యం అన్నారు. గృహలక్ష్మి పథకం కింద ఇచ్చిన మూడు వేల ఇళ్లు కాకుండా ఇటీవల ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు పర్యటనలో మన జిల్లాకు అదనంగా రెండు వేలు ఇస్తానని హామీ ఇచ్చారన్నారు. అదేవిధంగా దళిత బంధు కూడా అన్ని వర్గాల పేద వారికి ఇస్తామని తెలిపారు. ప్రతిపక్ష ఎమ్మెల్యే నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమిటో చూపాలన్నారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులే మనకు కళ్లకు కనిపిస్తున్నాయని, ఆ పథకాలను చూసి జెడ్పీచైర్‌పర్సన్, ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతికి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు.

నాయకులు, కార్యకర్తలే నా బలం

బీఆర్ఎస్ పార్టీలోని నాయకులు, కార్యకర్తలే తన బలమని, పేద వర్గానికి చెందిన తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని బడే నాగజ్యోతి మహిళలను, కార్యకర్తలు, నాయకులను కోరారు. డబ్బు సంచులతోని ఎవరు రాలేదని, కేవలం అభివృద్ధి పనులు, పథకాలతోనే ప్రజల్లోకి వెళ్తున్నట్లు వివరించారు. బూత్ లెవల్, వంద ఓట్లకు ఏర్పాటు చేసిన ఇన్‌చార్జ్‌లు సమన్వయంతో పనిచేయాలని మూడు మండలాల ఇన్‌చార్జ్, రోడ్లు, భవనాల కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంతటి విజయ, జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ, మండల పార్టీ అధ్యక్షుడు సునీల్ కుమార్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య, నాయకులు సర్దార్, మల్లారెడ్డి, ఖాజాపాషా, కూనూరు మహేష్, ప్రదీప్‌రావు, కోనేరు నగేష్, సలీం, మహిళలు పాల్గొన్నారు.

మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ



పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ సాగర్, ఎంపీపీ వినోద

చిట్యాల: మండలంలోని చల్లగరిగ, గోపాలపూర్, జూకల్, గుంటూరుపల్లి, గ్రామాలకు చెందిన డ్వాక్రా మహిళ సంఘాలకు జూకల్ రైతు వేదికలో ఉచితంగా కట్టుమిషన్లు జెడ్పీటీసీ గొర్రె సాగర్, ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. అలాగే చల్లగరిగ గ్రామంలో బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, ఎంపీడీఓ రామయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు కర్రె మంజుల అశోక్‌రెడ్డి, దప్పటి రజిత శ్రీనివాస్, పుట్టపాక మహేందర్, పువ్వాడ రాణి వెంకన్న, ఎంపీటీసీ జంబుల తిరుపతి, ఏపీఎం మంజుల, సీసీ రమాదేవి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు



గాయపడిన విజయ్

చిట్యాల: మండల కేంద్రంలోని గ్యాస్ గోదాం శివారులో శుక్రవారం రాత్రి బొలెరో, టాటా ఏసీ వాహనాలు ఢీకొని పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన తిప్పనవేని విజయ్, గోపగాని ఓదేలు ఇద్దరు కలిసి చిట్యాలలో రైస్ మిల్లులో బియ్యం పట్టించుకుని నవాబుపేటకు టాటా ఏసీ వాహనంలో వెళ్తున్నారు. ఈ క్రమంలో మండలంలోని గోపాలపూర్ గ్రామానికి చెందిన 11 మంది బొలెరో వాహనంలో కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం బిజ్జిగిరి షరీఫ్‌కు వెళ్లి మొక్కులు చెల్లించుకుని తిరిగి ఇంటికి వస్తున్నారు. ఈ క్రమంలో మండల కేంద్రంలోని గ్యాస్ గోదాం వద్ద రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో క్షతగాత్రులను చిట్యాల సివిల్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇద్దరు వ్యక్తులను మెరుగైన వైద్యం కోసం ఎంజీఎంకు 108 వాహనంలో తరలించారు. కాగా ఇద్దరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలిసింది.

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బొడ్డెమ్మ



బొడ్డెమ్మ వేడుకలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

టేకుమట్ల(రేగొండ): తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బొడ్డెమ్మ అని రేగొండ మండలం, రామన్నగూడెంతండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కామిడి సతీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థులచే పుట్టమట్టిని తెప్పించి బొడ్డెమ్మను చేసి ఆడిపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుసు వెంకన్న, అంగన్‌వాడీ టీచర్ బుర్ర సరస్వతి, ఆయా అస్లీ, తదితరులు పాల్గొన్నారు.